ఈనాడు
epaper.eenadu.net

# ఉచిత వైద్య శిబిరం

చీకటిగూడెం(కేతేపల్లి), న్యూస్‌టుడే: పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నా మని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ అధికార ప్రతినిధి జి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జీఎంఆర్ సంస్థ ఆధ్వ




మందులు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి వెంకటేశ్వర్‌రావు

ర్యంలో చీకటిగూడెంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఆర్థికంగా ఉన్నవారు, సంస్థల నిర్వాహకులు సమాజంలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. సర్పంచి కోట వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు దాచేపల్లి నర్మద, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, జీఎంఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.